# 39th Annual
# Vivekananda
# Cultural Awards
## (School Level)

19 Aug, 2026 to 30 Aug, 2026



# invitation

**Sri Ramakrishna Seva Samithi,**
**VL Puram, Bapatla**

**శ్రీరామకృష్ణ సేవా సమితి,**
**విజయలక్ష్మీపురం, బాపట్ల**

Without the ability for expression, education is not complete. The ability to analyze, question and describe in one's own way is real education. That is what Swami Vivekananda taught. Our Samithi is organizing these competitions to give children a feel of practicing those skills. Further, it is imperative for students to study Swami Vivekananda, who is a role model for the modern youth.

We heartily welcome the school level children of Bapatla and surrounding areas for the 39th Annual Vivekananda Cultural Competitions to be conducted from 19 Aug, 2026 to 30 Aug, 2026 in the Samithi Campus. The winners would be given certificates and other prizes in a special programme to be conducted on 06 Sep, 2026 (Sunday). Some of the competitions carry a cash prize.

Yours in service of Sri Ramakrishna,

Amirapu Natarajan,
Secretary.

# 39వ వార్షిక వివేకానంద సాంస్కృతిక బహుమతులు (పాఠశాల స్థాయి)



# ఆహ్వానము

పరిశీలించే శక్తి, ప్రశ్నించే శక్తి, తెలుసుకున్న దాన్ని సొంత మాటలలో వివరించే శక్తి కావాలి. అదే నిజమైన విద్యాభ్యాసమని వివేకానంద స్వామి చెప్పారు. విద్యార్థులు దీనిని సాధన చెయ్యడం కోసమే ఈ పోటీలను ఏర్పాటు చేశాము. అంతే కాక, నేటి యువతరానికి ఆదర్శ పురుషుడైన వివేకానంద స్వామి సందేశాన్ని చదవడం, నేర్చుకోవడం ఎంతైనా అవసరం.

ఈ లక్ష్యంతో మాచేత నిర్వహించబడుతున్న 39వ వార్షిక అంతర పాఠశాలల సాంస్కృతిక, వైజ్ఞానిక పోటీలకు బాపట్ల మరియు పరిసర మండల ప్రాంత విద్యార్థినీ విద్యార్థులందరికీ ఇదే మా ఆహ్వానము. తగిన ధ్రువపత్రం గల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులెవరయినా నేరుగా పాల్గొనవచ్చు. ఈ పోటీలు 19-08-2026 నుంచి 30-08-2026 వరకూ మన సమితి ఆవరణలో జరుగుతాయి.

ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు 06-09-2026 (ఆదివారం)న సా.4 గంటలకు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సర్టిఫికెట్టుతో పాటు ఇతర బహుమతులు కూడా ఇవ్వబడతాయి. కొన్ని పోటీలకు నగదు బహుమతులు కలవు.

పరమేశ్వర చరణ సేవలో,
అమిరపు నటరాజన్,
కార్యదర్శి

### 39TH ANNUAL

# VIVEKANANDA CULTURAL AWARDS PRIZE DISTRIBUTION CEREMONY

### (SCHOOL LEVEL)

The prize distribution will be held at a special ceremony held on 6 Sep, 2026 (Sunday) at 4 pm in the Vivekananda Bhavan of our Samithi.

Swamis of the Ramakrishna Order would grace the occasion, address the students and give away the prizes.

### 39వ వార్షిక

# వివేకానంద సాంస్కృతిక బహుమతుల ప్రదానోత్సవము

### (పాఠశాల స్థాయి)

**06.09.2026** శనివారం సాయంత్రం **4.00** గంటలకు మన సమితి వివేకానంద భవనంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతి ప్రదానం జరుగును. ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ మఠ సాధువులు విచ్చేసి, విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, బహుమతి ప్రదానం చేస్తారు.

# 39వ వార్షిక వివేకానంద సాంస్కృతిక బహుమతులు (పాఠశాల స్థాయి)



## REGISTRATION

Registration cards may be obtained 30 minutes before the start of any competition. Last minute admission will depend on the convenience of the organizers. For each competition, per head, Rs.5/- is the fee.

**పోటీలకు రిజిస్ట్రేషన్ కార్డులను పోటీకి 30 ని|| ముందు రుసుము చెల్లించి పొందవచ్చు. చివరి నిముషంలో నమోదు చేసుకోవడం నిర్వాహకుల సౌలభ్యాన్ని బట్టి ఉంటుంది. ప్రతి పోటీకి, అభ్యర్థికి ప్రవేశ రుసుము రూ.5/- మాత్రమే.**

All the students from Municipal, Government Schools or Ashrama Pathasalas, with appropriate identification, would be allowed to compete free of charge.

**తగిన ధ్రువపత్రం ఉన్న మునిసిపల్, ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అన్ని పోటీలలోనూ ప్రవేశం ఉచితం.**

# 19.08.2026 WEDNESDAY

## PAINTING, DRAWING, SCULPTING (FOR CLASSES 5, 6, 7)




### 1. Toy Clay Modelling

టాయ్ క్లేతో బొమ్మ తయారీ 9-10 am

Topic: “Vinayaka” The students should bring the clay and may take away the idol after judgement.

అంశం: “వినాయక” అవసరమైన క్లే ను విద్యార్థులే తెచ్చుకోవాలి. న్యాయనిర్ణయం తరువాత బొమ్మను తీసుకుపోవచ్చు.

### 2. Colouring a Mandala



మండల వర్ణీకరణ 10.30-11.30 am

The given ‘Mandala’ should be coloured.

ఇచ్చిన ‘మండల’ చిత్రానికి రంగులు వేయాలి.



### 3. Painting

చిత్రలేఖనం: 11.30 am -1 pm.

Topic: “కొండలు, నదులు”: “hills and rivers.”

Read the rules. నియమాలు చదవండి.



### 4.Spot pencil drawing:

పెన్సిల్తో చిత్రలేఖనం: 2.30-3.30 pm.

Topic: A picture would be shown which must be drawn on the paper given. Students should bring pencil, eraser, pad etc. అంశం: చూపబడిన చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో చిత్రించాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

### 5. Kolam:

ముగ్గు : 3.30pm - 4.30pm.

Topic: The kolam that is displayed should be reproduced on the given paper. Students should bring a pencil, eraser, pad etc. అంశం: చూపబడిన మెలికల ముగ్గు చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో గీయాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

# 20.08.2026 THURSDAY

## PAINTING, DRAWING, SCULPTING (FOR CLASSES 8, 9, 10)



### 1. Toy-Clay Modelling:

టాయ్-క్లేతో బొమ్మ తయారీ: 9-10 am Topic: “Vinayaka” అంశం: “వినాయక”. The students should bring the clay and may take away the idol after judgement. అవసరమైన క్లే ను విద్యార్థులే తెచ్చుకోవాలి. న్యాయనిర్ణయం తరువాత బొమ్మను తీసుకుపోవచ్చు.

### 2. Colouring a Mandala:

మండల వర్ణీకరణ: 10.30-11.30 am: The given ‘Mandala’ should be coloured. ఇచ్చిన ‘మండల’ చిత్రానికి రంగులు వేయాలి.



### 3.Painting :

చిత్రలేఖనం: 11.30 am to 1 pm. Topic: “కొండలు, నదులు” “hills and rivers.” Read the rules. నియమాలు చదవండి.



### 4. Spot pencil drawing:

పెన్సిల్తో చిత్రలేఖనం: 2.30-3.30 pm. Topic: A picture would be shown which must be drawn on the paper given. Students should bring pencil, eraser, pad etc. అంశం: చూపబడిన చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో చిత్రించాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

### 5. Kolam:

ముగ్గు : 3.30pm - 4.30pm. Topic: The kolam that is displayed should be reproduced on the given paper. Students should bring a pencil, eraser, pad etc. అంశం: చూపబడిన మెలికల ముగ్గు చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో గీయాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

# 21.08.2026 FRIDAY

## ESSAY-WRITING



### 1.IMPROMPTU ESSAY WRITING

(English or Telugu): ఆశువుగా వ్యాస రచన (తెలుగు లేదా ఇంగ్లీషు): 9-10am (Classes 8, 9, 10) Topic is given just before the competition. అంశం పోటీకి ముందు ప్రకటించబడుతుంది. దాని మీద అప్పటికప్పుడు వ్యాసం వ్రాయాలి.




### 2. ESSAY WRITING - ENGLISH:

10-11pm (Classes 6 to 10) “My favourite character from Mahabharata” Rules For Essay-Writing: Each event is 45 min in duration. Original, creative ideas and good handwriting would score better. Bring pad and pen. Paper would be provided.

### 3. (Essay Writing in Telugu):

తెలుగులో వ్యాసరచన 11-12 pm (6 - 10 తరగతులకు) అంశం - “మహాభారతంలో నాకు నచ్చిన వ్యక్తి.” వ్యాసరచన పోటీలకు నియమాలు: పోటీకి సమయం 45 నిమిషాలు. విద్యార్థులు వ్యాసాలను తమ సొంతగా, సృజనాత్మకంగా వ్రాయడానికి ప్రయత్నించాలి. దస్తూరీ చక్కగా ఉండాలి. పెన్ను, అట్ట తెచ్చుకోవాలి. వ్రాసేందుకు కాగితాలు ఇవ్వబడతాయి.

## CRAFTS

### 4. ORIGAMI :


3 - 4 pm (Classes 6 to 10) Topic: Any item in the style of “ORIGAMI” should be prepared with the A4 size white papers given.

### 5. COLLAGE-MAKING:

4 - 5 pm (Classes 6 to 10) Topic: “Zoo-Park”. A ‘collage’ using paper-clippings should be made on the spot. Required Materials and cuttings should be brought by the candidates. A4 or bigger size can be made.

# 22.08.2026 SATURDAY

## MEMORY AND BRAINS



### MEMORY RETENTION TEST (TELUGU)

1. తెలుగులో ధారణాశక్తి పోటీ: (తెలుగులో మాత్రమే) 10 - 11.30 am (8, 9, 10 తరగతులకు). నిబంధనలు - తెలుగులో ఒకటి లేదా ఎక్కువ కథలు వినిపించబడతాయి. ముందు వాటిని విని, తర్వాత 45 నిమిషాలలో వ్యాసంగా వ్రాయాలి.

### 2. BRAIN-TEASER TEST:

A written test of puzzles and problems to make you think! 11.30 am-12.30 pm (8, 9, 10 Classes).

### 3. (Telugu Dictation)

తెలుగులో ఉక్తలేఖనము : 2-3 pm (4, 5 తరగతులకు), 3-4 pm (6, 7 తరగతులకు).

### 4. Test of Spellings in English:

4-5 pm (Classes 6, 7); 5-6 pm (Classes 8, 9, 10) The spelling tests would be based on The Oxford Advanced Learners' Dictionary.

# 23.08.2026 SUNDAY

## MUSIC EVENTS



"సంగీతం పోటీలన్నింటికీ నగదు బహుమతి కలదు".

### 1. Carnatic Classical Music:

కర్ణాటక శాస్త్రీయ సంగీతం : 9-10 am. For Classes 1,2,3,4 అంశం: ఏవైనా 5 సరళీస్వరములు లేదా ఏవైనా 3 జంట స్వరములు పాడవలెను. For Classes 5,6,7 అంశం: ధ్రువతాళ లేదా త్రిపుటతాళ లేదా అటతాళ అలంకారము, లేదా ఏదైనా పిళ్ళారి గీతం పాడవలెను. For Classes 8, 9,10 అంశం: పిళ్ళారి గీతం లేదా స్వరజతి లేదా వర్ణం పాడవలెను.

**The following competitions would be conducted for 5,6,7 classes as one group and 8, 9, 10 classes as one group.**

### 2. Light Devotional Music:

లలితభక్తి గీతాలు: 9.30-10.30 am. Only devotional songs of light music should be sung. భక్తిభావం కలిగిన లలిత గీతాలు మాత్రమే పాడవలెను.

3.'పుష్పాంజలి'లోని వివేకానంద సందేశగీతం సోలో: 10.30-11 am. పుష్పాంజలి పేజీ 102-105. మీకు నచ్చిన పాట పాడవచ్చు. ఇక్కడ ఇచ్చిన యూట్యూబ్ లింకులో ఆ పాటలను విని, నేర్చుకోవచ్చు.

TQRCG

### 4. Group Bhajan:

బృందభజన : 11-11.30 am. మీకు నచ్చిన భజనను పాడవచ్చు. తాళములు, డప్పు వాయించవచ్చు.

### 5. Patriotic song solo:



దేశభక్తి గీతాలు: 11.30 am to 12.30 pm

### 6. Patriotic song Group:

దేశభక్తి గీతాలు బృందగానం: 12.30 - 1pm. సంఖ్య కనిష్ఠం-3, గరిష్ఠం-6. కాలవ్యవధి ఐదు నిమిషాలు.

Rules: Film songs would not be allowed. Group events may have 3 to 6 members from the same school. Time 5 min. నిబంధనలు: సంగీతం పోటీలలో సినిమా పాటలు అనుమతించబడవు. బృందం సభ్యుల సంఖ్య కనిష్ఠం-3, గరిష్ఠం - 6. కాలవ్యవధి ఐదు నిమిషాలు. భజనకు కావలసిన సామగ్రి విద్యార్థులే తెచ్చుకోవలెను.



# 24.08.2026 MONDAY
## SLOKAS AND PADYAMS



### 1. Recitation of Slokas
సంస్కృత శ్లోక పఠన పోటీ

**a.Level I:**

9.30-10am LKG, UKG & I std: భగవద్గీత 3వ అధ్యాయంలో 20, 21, 22, 23, 24 శ్లోకాలు. (పుష్పాంజలి 149) Slokas 20 to 24 of Bhagavad Gita Chap 3.

**b.Level II:**

10-11am 2,3,4 Classes: భగవద్గీత 3వ అధ్యాయంలో 25 to 31 శ్లోకాలు (పుష్పాంజలి 150) Slokas 25 to 31 of Bhagavad Gita Chapter 3.

**c.Level III:**

11 – 12pm 5,6,7 Classes: : "నీతిశ్లోకములు" పుష్పాంజలి 131వ పేజీలో నుంచి "భూప్రదక్షిణ.., శ్లోకార్ధేన.., నాన్నోదక.., ఆకాశాత్పతితం.., పరోపకారాయ.., దుర్భిక్షేచాన్నదాతారం.." అనే 6 శ్లోకాలు చెప్పాలి. (శ్లోకాలు మాత్రమే)

**d.Level IV:**

11-12.30pm 8,9,10 Classes: : "నీతిశ్లోకములు" పుష్పాంజలి 131-132 పేజీలలో నుంచి "భూప్రదక్షిణ.., శ్లోకార్ధేన.., నాన్నోదక.., ఆకాశాత్పతితం.., పరోపకారాయ.., దుర్భిక్షేచాన్నదాతారం.., మృత్పిండ.., మాతృవత్.., జిహ్వాగ్రే.." అనే 9 శ్లోకాలు చెప్పాలి. (శ్లోకాలు మాత్రమే)

*Level III, Level IV లలో న్యాయనిర్ణేతలు అడిగిన విధంగా శ్లోకాలు చెప్పాలి.

---



### 2. Writing Telugu Poems
తెలుగు పద్యాల వ్రాత పోటీ:

10-11 am: (5,6,7 విద్యార్థులకు) అంశం: పుష్పాంజలి పుస్తకంలో 116-117 పేజీలలోని కాళహస్తీశ్వర శతకంలోని "నిను సేవింపగ.., ఏ వేదంబు.., నిన్నున్నమ్మిన.., కొడుకుల్.. " అనే 4 పద్యాలు పదభంగం లేకుండా వ్రాయాలి.

# 25.08.2026 TUESDAY

## 1. GROUP DISCUSSION, COMPREHENSION AND STORY TELLING:



### 1. Group Discussion:

బృందచర్చ 8th class (9.30-10.30 am); 9th class (10.30-11.30 am); 10th class (11.30 am-12.30 pm) Topic: “Is earning money the only aim of education?” అంశం: “చదువు యొక్క లక్ష్యం డబ్బు సంపాదించడం మాత్రమేనా?” Rules: Students should discuss the given topic, either in English or Telugu. The aim of the competition and method would be detailed in the beginning of the competition. The expression and the ability to discuss, accept, accommodate and absorb ideas from others would be tested. ఇచ్చిన అంశాన్ని విద్యార్థులు చర్చించాలి. తెలుగులో లేదా ఆంగ్లంలో మాట్లాడవచ్చును. చర్చ ఎలా జరపాలో పోటీ ప్రారంభంలో వివరించబడుతుంది. ఈ పోటీలో విద్యార్థులకు ఇచ్చిన అంశాన్ని గురించి తమకు తెలిసినది బాగా వివరించగలిగే శక్తితో పాటు, ఇతరులతో ఎలా చర్చిస్తున్నారో, ఇతరుల చెప్పే విషయాలను ఎంత బాగా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారో, చర్చ సమయంలో ఎలా ప్రవర్తిస్తున్నారో, పరీక్షిస్తారు.

### 2. Telugu Comprehension (Written)

తెలుగు చదివి అర్థం చేసుకునే పోటీ (వ్రాతపోటీ)
(6, 7 classes) : 2 to 3 pm : చదివి అర్థం చేసుకోవడం - ఇచ్చిన అంశాన్ని చదివి, దాని మీద అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయాలి.

### 3. Let me tell you a story!

ఒక కథ చెపుతా విను! (తెలుగులో మాత్రమే)
3 to 4.30 pm (6, 7, 8, 9, 10 classes) పుష్పాంజలి పుస్తకంలోని ‘మార్గదర్శక కథలు’ అనే అధ్యాయంలో నుంచి మీకు నచ్చిన కథను చెప్పాలి. కేవలం పుస్తకంలో ఉన్నది చెప్పకుండా, దానికి మీ సృజనాత్మకతను జోడించి, మీ మాటలలో చెప్పాలి. 4 నిమిషాలు సమయం.

# 26.08.2026 WEDNESDAY

## RECITING STOTRAS





### 1.కృష్ణాష్టకము

9.30-10.30 am: 5 - 6 Classes: కృష్ణాష్టకము కంఠస్థము చేసి పఠించాలి. దాని పాఠం సమితిలో పొందవచ్చు లేదా ఈ లింకులో డౌన్లోడు చేసుకోవచ్చు.

### 2.మహాలక్ష్మ్యష్టకము


10-11 am: 7 - 8 Classes: మహాలక్ష్మీ అష్టకము కంఠస్థము చేసి పఠించాలి. దాని పాఠం సమితిలో పొందవచ్చు లేదా ఈ లింకులో డౌన్లోడు చేసుకోవచ్చు.

The scripts for the above Stotras are furnished at the end of this flyer.

**పై స్తోత్రాలను ఈ కరపత్రం చివర చూడవచ్చు.**

## GENERAL QUIZ SCREENINING TEST

### 3. General Quiz: Screening Test:




జనరల్ క్విజ్ స్క్రీనింగ్ టెస్ట్: Both English and Telugu: Level I: 5,6,7 classes (3-4pm); Level II: 8,9,10 classes (4-5 pm). Each team should consist of 3 members. An Identity Card is a must! A preliminary written test is conducted for screening the teams. Qualified teams would be promoted to the Final to be held on 30.08.2026. Any number of teams can attend from a school. Fee Rs.15/team.

టీముకు (జట్టుకు) ముగ్గురు సభ్యులు ఉండాలి. గుర్తింపు కార్డు తప్పనిసరి. 5,6,7 తరగతులు ఒక స్థాయి(3-4pm); 8,9,10 తరగతులు ఒక స్థాయిగా (4-5 pm) జరుగుతుంది. ఈ పోటీలో ముందుగా వ్రాతపరీక్ష (screening test) జరుగుతుంది. వ్రాత పరీక్షలో ఎన్నికైన టీములు 30.08.2026 తేదీలో జరిగే ఫైనల్ క్విజ్ లో ప్రవేశిస్తారు. ఫీజు టీముకు రు. 15/-

# 27.08.2026 THURSDAY

## DEBATE, CURSIVE WRITING AND ELOCUTION



### 1. Debate in Telugu:

తెలుగులో డిబేట్ 8,9,10 classes. ఉ.10 గం. From each school One team consisting of two persons can participate. ప్రతి స్కూలు నుంచి ఇద్దరు సభ్యులున్న టీము ఒక్కటి మాత్రమే పోటీ చేయవచ్చు. పోటీ నియమాలు 1. పోటీ రెండు టీముల మధ్య జరుగుతుంది. 2. క్రింది అంశాలు అన్నింటి గురించి తెలుసుకుని, for/against ఎటువైపు అయినా మాట్లాడడానికి టీములు సిద్ధంగా ఉండాలి. అంశం మీద అవగాహన ముఖ్యం. 3. అంశాలలో for/against లాటరీ తీయబడతాయి. 4. అవసరమైతే, గెలిచిన టీము ఇంకొక టీముతో మళ్ళీ పోటీ చేయవలసి ఉంటుంది. ఇతర నియమాలు పోటీకి ముందు వివరించబడతాయి. టీముకు రు.10/-

డిబేట్ కు అంశాలు: 1.యుద్ధాలు అవసరమా, కాదా 2. బుద్ధిబలం కావాలా, శారీరకబలం కావాలా? 3. స్కూల్ యూనిఫారంలు ఉండాలా, వద్దా? 3. ప్లాస్టిక్ వస్తువులు బాన్ చెయ్యాలా, వద్దా? 4. పరీక్షలు పెట్టాలా, వద్దా? 5. పుస్తకాల ద్వారా విద్య, వీడియోల ద్వారా విద్య: ఏది మంచిది?

### 2. Cursive Writing English:




10-11 am (Classes 6 & 7) Topic:
The given text should be written in cursive hand-writing on the given ruled paper.

### 3. Elocution in Telugu

తెలుగులో వక్తృత్వము: 3-4 pm:
6-10 classes అంశము: "ప్రపంచ దేశాలలో భారతదేశం విశిష్టత!"



### 4. Elocution in English:

4-5 pm: 6-10 classes
Topic: "The greatness of Bharat among the nations of the world!"

# 28.08.2026 FRIDAY

## SPOT MODEL MAKING




### 1. Spot Model Making (Classes 6, 7, 8)

విజ్ఞానశాస్త్ర నమూనా: 2.30-4 pm
A still or working model which explains a concept of general science. విజ్ఞానశాస్త్రాన్ని వివరించే ఏదైనా నమూనా Still or working model. See rules below:

# 29.08.2026 SATURDAY

## SPOT MODEL MAKING



### 1. Spot Model Making (Classes 9 & 10)

విజ్ఞానశాస్త్ర నమూనా: 2.30-4 pm
A still or working model which explains a concept of general science. విజ్ఞానశాస్త్రాన్ని వివరించే ఏదైనా నమూనా Still or working model. See rules below:



### RULES FOR SPOT MODEL MAKING:

1. No fee for this competition. 2. Students must be able to explain their model. 3. No model painted on a chart would be considered. 4. All the items required should be brought by the student. 5. Only one student competitor is allowed at the model. నిబంధనలు: 1. ఈ పోటీకి ప్రవేశ రుసుము లేదు. 2. విద్యార్థులు తమ మోడలును తగు విజ్ఞానశాస్త్ర సూత్రం లేక సిద్ధాంతం ఆధారంగా వివరించాలి. 3. చార్ట్ మీద చిత్రించిన నమూనాలు అనుమతించబడవు - 3D నమూనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 4. మోడల్ తయారీకి అవసరమయ్యే సామగ్రి విద్యార్థులదే. 5. మోడల్ తయారీ పోటీ ఒక విద్యార్థికి మాత్రమే పరిమితం చేయబడింది.

# 30.08.2026 SUNDAY

## GENERAL QUIZ

**1.General Quiz Finals: 5,6,7 classes**

జనరల్ క్విజ్ ఫైనల్స్ 9.30am
(Note: Screening test on 26.08.2026,
3 to 4 pm)

**2. General Quiz Finals: 8,9,10 classes**

జనరల్ క్విజ్ ఫైనల్స్ 3.30pm
(Note: Screening test on 26.08.2026,
4 to 5 pm)

**Rules for General Quiz:**

Identity Card is a must! General Knowledge, Current affairs, Culture and Science would be the main topics in the quiz competitions.
నిబంధనలు: గుర్తింపు కార్డు తప్పనిసరి. ఈ పోటీలో జి.కె., సంస్కృతి, సైన్స్ విభాగాలలో ప్రశ్నలు ఉంటాయి.

# మరికొన్ని నియమ నిబంధనలు

# A FEW MORE RULES AND REGULATIONS




1.అన్ని పోటీలూ ప్రకటించిన సమయానికి ప్రారంభమవుతాయి.
All the competitions would start on time.
2.అన్ని నిబంధనలూ పూర్తిగా చదివి, అనుసరించండి.
Read all rules and follow them.
3. పోటీలలో పాల్గొనగోరే వారు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి, ప్రతి పోటీకి కనీసం అరగంట ముందు హాజరు కావాలి. చివరి నిముషంలో నమోదు నిర్వాహకుల సౌలభ్యాన్ని బట్టి ఉంటుంది.
Candidates must arrive half an hour early for registration. Last minute registration would be at the convenience of the organizers.

## A FEW MORE RULES AND REGULATIONS




4.అభ్యర్థులు వేర్వేరు పోటీలలో పాల్గొనేటప్పుడు రిజిస్ట్రేషన్ కార్డులలో తమ పేరు ఒకే విధంగా వ్రాయాలి. రిజిస్ట్రేషన్ కార్డుల మీద పూర్తి పేరు, సరియైన సమాచారము నింపి ఇవ్వాలి. అడిగినప్పుడు తమ స్కూలు గుర్తింపు కార్డును చూపాలి. సరైన వివరాలు ఇవ్వని వారు పోటీ చేయడానికి అనుమతించబడరు.

Candidates should write their names uniformly in all the events they participate in and give their proper information. Should show their identity cards on demand.

5. ఒకే సమయంలో జరిగే వేరువేరు పోటీలలో పాల్గొనాలనుకునే విద్యార్థులకు అవసరాన్ని బట్టి సమయం కేటాయించబడుతుంది. In case of clash of timings of competitions, candidates would be allotted extra time accordingly.

6. చిత్రలేఖన పోటీలకు నిబంధనలు: 1. చిత్రలేఖనానికి సుమారు A3 సైజుగల డ్రాయింగ్ షీటును వాడవచ్చు. 2. అవసరమైన సామగ్రిని విద్యార్థులే తెచ్చుకోవాలి. 3 . పెయింటింగ్ యొక్క ఔట్-లైన్ ముందుగానే గీసి తెచ్చుకోవచ్చును. 4. స్కెచ్ పెన్లు, స్కేళ్ళు, కలర్ పెన్సిళ్ళు, క్రేయాన్స్ వాడకూడదు. వాటర్ కలర్స్ మాత్రమే వాడాలి.

Rules for Painting, Drawing and Sculpting competitions: 1. An A3 sized sheet may be used for painting. All items needed shall be brought by the student. 3. Students may draw the outline beforehand. 4. Only water colours should be used for painting. Sketch pens, scales, colour pencils and crayons should not be used.

7. అన్ని పోటీలకూ పుష్పాంజలి పుస్తకం కొత్త ఎడిషను మాత్రమే ఉపయోగించాలి.

For all competitions, where it matters, the latest edition of 'Pushpanjali' book must be used.




## A FEW MORE RULES AND REGULATIONS

8. అన్ని టీము పోటీలలోనూ ఒక పాఠశాల నుంచి ఒకటి లేదా ఎక్కువ టీములు పాల్గొనవచ్చును. ఒక టీములో పాల్గొన్న విద్యార్థి వేరొక టీములో పాల్గొనరాదు. డిబేట్ పోటీలో మాత్రం ఒక స్కూలు నుంచి ఒక టీము మాత్రమే పాల్గొనవచ్చు.
In all the team events, a candidate who performs in a team should not participate in other teams in the same competition, except in Debate, where only one team from one school is allowed.
9. వివిధ పోటీలకు అవసరమైన సాహిత్యం నామమాత్రపు ధరలకు సమితిలో లభిస్తుంది. పుష్పాంజలి తక్కువ ధరకు, విద్యార్థులకు మాత్రమే, రూ.30/-కి లభిస్తుంది.
Literature that may be useful for the competitions would be available at samithi at nominal cost of Rs.30/-.
10. నగదు బహుమతులు నిర్వాహకుల నిర్ణయం మేరకు ఇవ్వబడతాయి.
The amount and selection of cash prizes is totally at the discretion of the organizers.
11. బహుమతి విజేతలు తమ పేర్లు, ఇతర వివరాలను ప్రదర్శనకు ఉంచిన ఫలితాల బోర్డులో సరిచూసుకోవాలి. తేడాలు ఉంటే వెంటనే నిర్వాహకులకు తెలియజేయాలి.
The students should check the results table and should immediately bring any discrepancies to the notice of the organizers.
అన్ని విషయాలలోనూ నిర్వాహకులదే తుది నిర్ణయం.
The Decision of the organizers is final and binding in all the matters.

# కృష్ణాష్టకం



వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్ |
దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్ || 1

అతసీ పుష్ప సంకాశం హార నూపుర శోభితమ్ |
రత్న కంకణ కేయూరం కృష్ణం వందే జగద్గురుమ్ ||2

కుటిలాలక సంయుక్తం పూర్ణచంద్ర నిభాననమ్ |
విలసత్ కుండలధరం కృష్ణం వందే జగద్గురమ్ ||3

మందార గంధ సంయుక్తం చారుహాసం చతుర్భుజమ్ |
బర్హి పింఛావ చూడాంగం కృష్ణం వందే జగద్గురుమ్ ||4

ఉత్ఫుల్ల పద్మపత్రాక్షం నీల జీమూత సన్నిభమ్ |
యాదవానాం శిరోరత్నం కృష్ణం వందే జగద్గురుమ్ ||5

రుక్మిణీ కేళి సంయుక్తం పీతాంబర సుశోభితమ్ |
అవాప్త తులసీ గంధం కృష్ణం వందే జగద్గురుమ్ ||6

గోపికానాం కుచద్వంద కుంకుమాంకిత వక్షసమ్ |
శ్రీనికేతం మహేష్వాసం కృష్ణం వందే జగద్గురుమ్ ||7

శ్రీవత్సాంకం మహోరస్కం వనమాలా విరాజితమ్ |
శంఖచక్ర ధరం దేవం కృష్ణం వందే జగద్గురుమ్ ||8

కృష్ణాష్టక మిదం పుణ్యం ప్రాతరుత్థాయ యః పఠేత్ |
కోటిజన్మ కృతం పాపం తత్క్షణేన వినశ్యతి ||

# మహాలక్ష్మ్యష్టకం



ఇంద్ర ఉవాచ -

నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సురపూజితే |
శంఖచక్ర గదాహస్తే మహాలక్ష్మి నమోఽస్తు తే || 1 ||

నమస్తే గరుడారూఢే కోలాసుర భయంకరి |
సర్వపాపహరే దేవి మహాలక్ష్మి నమోఽస్తు తే || 2 ||

సర్వజ్ఞే సర్వవరదే సర్వ దుష్ట భయంకరి |
సర్వదుఃఖ హరే దేవి మహాలక్ష్మి నమోఽస్తు తే || 3 ||

సిద్ధి బుద్ధి ప్రదే దేవి భుక్తి ముక్తి ప్రదాయిని |
మంత్ర మూర్తే సదా దేవి మహాలక్ష్మి నమోఽస్తు తే || 4 ||

ఆద్యంత రహితే దేవి ఆదిశక్తి మహేశ్వరి |
యోగజ్ఞే యోగ సంభూతే మహాలక్ష్మి నమోఽస్తు తే || 5 ||

స్థూల సూక్ష్మ మహారౌద్రే మహాశక్తి మహోదరే |
మహా పాప హరే దేవి మహాలక్ష్మి నమోఽస్తుతే || 6 ||

పద్మాసన స్థితే దేవి పరబ్రహ్మ స్వరూపిణి |
పరమేశి జగన్మాతః మహాలక్ష్మి నమోఽస్తు తే || 7 ||

శ్వేతాంబరధరే దేవి నానాలంకార భూషితే |
జగస్థితే జగన్మాతః మహాలక్ష్మి నమోఽస్తు తే || 8 ||

మహాలక్ష్మష్టకం స్తోత్రం యః పఠేద్ భక్తిమాన్ నరః |
సర్వ సిద్ధి మవాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా ||

ఏకకాలే పఠేన్నిత్యం మహాపాప వినాశనమ్ |
ద్వికాలం యః పఠేన్నిత్యం ధన ధాన్య సమన్వితః ||

త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రు వినాశనమ్ |
మహాలక్ష్మీ ర్భవేన్నిత్యం ప్రసన్నా వరదా శుభా ||

[ఇతి శ్రీ ఇంద్రకృతం మహాలక్ష్మ్యష్టకస్తోత్రం సంపూర్ణం]

# 24.08.2026 MONDAY

# SLOKA RECITATION COMPETITION

## THE SYLLABUS TO MEMORIZE

### LEVEL 1

కర్మణైవ హి సంసిద్ధిం
ఆస్థితా జనకాదయః ।
లోకసంగ్రహ మేవాపి
సంపశ్యన్ కర్తు మర్హసి ॥20॥

యద్యదాచరతి శ్రేష్ఠః
తత్తదేవేతరో జనః ।
స యత్ ప్రమాణం
కురుతే లోకస్తదనువర్తతే ॥21॥

న మే పార్థాస్తి కర్తవ్యం
త్రిషు లోకేషు కించన ।
నానవాప్త మవాప్తవ్యం
వర్త ఏవ చ కర్మణి ॥22॥

యది హ్యహం న వర్తేయం
జాతు కర్మణ్యతంద్రితః ।
మమ వర్త్మాను వర్తంతే
మనుష్యాః పార్థ సర్వశః ॥23॥

ఉత్సీదేయు రిమే లోకాః
న కుర్యాం కర్మ చే దహమ్ ।
సంకరస్య చ కర్తా స్యాం
ఉపహన్యా మిమాః ప్రజాః ॥24॥

### LEVEL 2

సక్తాః కర్మణ్య విద్వాంసో
యథా కుర్వంతి భారత ।
కుర్యాద్ విద్వాం స్తథా సక్తః
చికీర్షుర్ లోక సంగ్రహమ్ ॥25॥

న బుద్ధిభేదం జనయేత్
అజ్ఞానాం కర్మసంగినామ్ ।
యోజయేత్ సర్వకర్మాణి
విద్వాన్ యుక్త స్సమాచరన్ ॥26॥

ప్రకృతేః క్రియమాణాని
గుణైః కర్మాణి సర్వశః ।
అహంకార విమూఢాత్మా
కర్తాఽ హ మితి మన్యతే ॥27॥

తత్త్వవిత్తు మహాబాహో
గుణకర్మ విభాగయోః ।
గుణా గుణేషు వర్తంతే
ఇతి మత్వా న సజ్జతే ॥28॥

ప్రకృతేర్ గుణసంమూఢాః
సజ్జంతే గుణకర్మసు ।
తానకృత్స్న విదో మందాన్
కృత్స్నవిన్న విచాలయేత్ ॥29॥

మయి సర్వాణి కర్మాణి
సన్న్యస్యా ధ్యాత్మ చేతసా ।
నిరాశీర్ నిర్మమో భూత్వా
యుధ్యస్వ విగత జ్వరః ॥30॥

యే మే మత మిదం నిత్యం
అనుతిష్ఠంతి మానవాః ।
శ్రద్ధావంతోఽ నసూయంతో
ముచ్యంతే తేఽ పి కర్మభిః ॥31॥

యే త్వేత దభ్యసూయంతో
నానుతిష్ఠంతి మే మతమ్ ।

**contd.. Level 3 and Level 4 on next page.**

# LEVEL 3

## నీతి శ్లోకములు

భూప్రదక్షిణ షట్కేన కాశీయాత్ర యుతేన చ ।
సేతుస్నాన శతైర్యశ్చ తత్ఫలం మాతృవందనే ॥

(ఆరుసార్లు భూప్రదక్షిణం చేసిన ఫలం, పెక్కు కాశీయాత్రలు చేసిన ఫలం, అనేక వందలసార్లు రామేశ్వరంలో సేతుస్నానం చేసిన ఫలం, ఒక్కసారి తల్లికి నమస్కరించుట వలన లభించును.)

శ్లోకార్థేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః ।
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్ ॥

(కోట్ల గ్రంథములలో చెప్పబడిన సారం మొత్తాన్ని అర్థశ్లోకంలో వివరిస్తాను. అదేమిటంటే, పరులకు ఉపకారం చెయ్యడమే పుణ్యం, పరులను పీడించుటయే పాపం.)

నాన్నోదక సమం దానం న ద్వాదశ్యాః పరం వ్రతమ్ ।
న గాయత్ర్యాః పరం మంత్రం న మాతుః పరదైవతమ్ ॥

(అన్నము, మంచినీరు ఇచ్చినదానికి మించిన దానము, ద్వాదశీ వ్రతమును మించిన వ్రతము, గాయత్రీ మంత్రమును మించిన మంత్రము, తల్లిని మించిన దైవము లేవు.)

ఆకాశాత్పతితం తోయం యథా గచ్ఛతి సాగరమ్ ।
సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి ॥

(ఆకాశం నుండి కురిసిన నీరంతా రకరకాల మార్గాలలో సముద్రాన్ని చేరినట్లే, ఏ దేవునికి, ఏ పద్ధతిలో నమస్కరించినా అది ఆ పరమాత్ముడికే చేరుతుంది.)

పరోపకారాయ దుహంతి గావః పరోపకారాయ వహంతి నద్యః ।
పరోపకారాయ ఫలంతి వృక్షాః పరోపకారార్థ మిదం శరీరమ్ ॥

(పరులకు ఉపకారం చెయ్యడం కోసమే ఆవులు పాలు ఇస్తున్నాయి. పరులకు ఉపకారం చెయ్యడం కోసమే నదులు ప్రవహిస్తున్నాయి. పరులకు ఉపకారం చెయ్యడం కోసమే చెట్లు ఫలాలను ఇస్తున్నాయి. అదే విధంగా మన శరీరం కూడా పరులకు ఉపకారం చెయ్యడం కోసమే.)

దుర్భిక్షే చాన్నదాతారం సుభిక్షే చ హిరణ్యదమ్ ।
చతురోఽహం నమస్యామి రణే ధీరం ఋణే శుచిమ్ ॥

(శ్రీ కృష్ణుడు ఇలా పలికాడు: కరవు సమయంలో అన్నదానం చేసేవాడికి, దేశం సుభిక్షంగా ఉన్నప్పుడు ధనాన్ని దానం చేసేవాడికి, యుద్ధంలో వెన్ను చూపని ధీరుడికి, ఇచ్చినమాట నిలబెట్టుకుని, అప్పు సకాలంలో తీర్చేవాడికి నేను నమస్కరిస్తాను.)



# LEVEL 4

**For Level 4, the total of above 6 slokas and the below 3 slokas.**



మృత్పిండ ఏకో బహుభాండరూపం సువర్ణమేకం బహుభూషణాని ।
గోక్షీరమేకం బహుధేను జాతం ఏకః పరాత్మా బహుదేహవర్తీ ॥

(కుండలు ఎన్ని ఆకారాలలో ఉన్నా మట్టి ఒక్కటే. నగలు ఎన్ని ఆకారాలలో ఉన్నా బంగారం ఒక్కటే. ఆవులు ఎన్ని రంగులలో ఉన్నా పాలుమాత్రం తెల్లగానే ఉంటాయి. అదే విధంగా జీవుల శరీరాలు వేర్వేరుగా కనిపించినా వాటిలోని పరమాత్మ ఒక్కడే.)

మాతృవత్ పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్ ।
ఆత్మవత్ సర్వభూతాని యః పశ్యతి స పండితః ॥

(పరస్త్రీలను తన తల్లిగాను, ఇతరుల డబ్బును మట్టిపెళ్ళతో సమానంగాను, అన్ని జీవులను తనతో సమానంగాను ఎవడు చూస్తాడో వాడే నిజమైన పండితుడు.)

జిహ్వాగ్రే వర్తతే లక్ష్మీ జిహ్వాగ్రే మిత్ర బాంధవాః ।
జిహ్వాగ్రే బంధన ప్రాప్తిః జిహ్వాగ్రే మరణం ధ్రువమ్ ॥

(నాలుక చివర మంచిమాట ఉండడం వలన సంపదలు కలుగుతాయి. మర్యాదగా మాట్లాడడం వలన అందరూ మనకు మిత్రులు, బంధువులు అవుతారు. తప్పుగా, నోటిదురుసుతో మాట్లాడడంవలన చిక్కుల్లో పడతాం, చివరికి మరణం కూడా సంభవించవచ్చు.)

## 24.08.2026 MONDAY

## PADYAM WRITING COMPETITION

## THE SYLLABUS TO MEMORIZE

### శ్రీ కాళహస్తీశ్వర శతకము

నిను సేవింపగ నాపదల్పొడమనీ, నిత్యోత్సవంబబ్బనీ
జనమాత్రుండననీ మహాత్ముడననీ సంసారమోహంబు పై
కొననీ జ్ఞానముగల్గనీ గ్రహగతుల్ కుందింపనీ, మేలు వ
చ్చిన రానీ యవి నాకు భూషణములే, శ్రీకాళహస్తీశ్వరా!

ఏ వేదంబు పఠించెలూత, భుజగంబే శాస్త్రముల్సాచె దా
నే విద్యాభ్యసనం బొనర్చె గరి, చెంచేమంత్రమూహించె, బో
ధావిర్భావనిదానముల్ చదువులయ్యా? కావు! మీ పాదసం
సేవాసక్తియె కాక జంతుతతికిన్, శ్రీ కాళహస్తీశ్వరా!

నిన్నున్నమ్మినరీతి నమ్మనొరులన్, నీకన్న నాకెన్న లే
రన్నల్దమ్ములు తల్లిదండ్రులు గురుండాపత్సహాయుండు నా
యన్నా! యెన్నడు నన్ను సంసృతి విషాదాంభోధి దాటించు య
చ్ఛిన్నానంద సుఖాబ్ధిదేల్చెదొకదే శ్రీ కాళహస్తీశ్వరా!

కొడుకుల్ పుట్టరటంచు నేడ్తురవివేకుల్ జీవనభ్రాంతులై!
కొడుకుల్ పుట్టరె కౌరవేంద్రునకనేకుల్, వారిచే నేగతుల్
వడసెన్? బుత్రులులేని యా శుకునకున్ వాటిల్లెనే దుర్గతుల్
చెడునే మోక్షపదం బపుత్రకునకున్ శ్రీ కాళహస్తీశ్వరా!